WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com


# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 301 మంగళవారం 03-3-2026 | పేజీలు : 4 | వెల : 5-00


## సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

- ఇ-వేలంలో భారీగా అక్రమాలు
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సిఎం రేవంత్‌కు క టిఆర్ బహిరంగ లేఖ



వివరాలు 2లో

### భారత్‌కు యురేనియం సహా ఇతర కీలక

# ఖనిజాలను సరఫరా

- పౌర ఇంధన అవసరాల కోసమే.. క్యాంప్‌సలు ఏర్పాటు చేయనున్న ఆ దేశ యూనివర్సిటీలు
- స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం పేరు 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం'గా మార్పు
- ఢిల్లీలో ఇద్దరు ప్రధానులు మోదీ, కార్నేల చర్చలు



న్యూఢిల్లీ, మార్చి 2**నవతరం**
భారత్‌కు యురేనియం సహా ఇతర కీలక ఖనిజాలను సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.15 లక్షల కోట్ల డాలర్లు) స్థాయికి చేర్చాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇవన్నీ అమలుకు వీలుగా 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందా' (కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్-సీఈపీఏ)న్ని కుదుర్చుకోవాలని ప్రతిపాదించాయి. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న కెనడా ప్రధాని మార్క్ కార్నే,

### దుబాయ్‌లో చిక్కుకున్న

## మంత్రి తుమ్మల

క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత



వివరాలు 2లో

హైదరాబాద్,మార్చి2 **నవతరం**
ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల



2లో

## ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి

- ఖమేని మరణించడంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు
- నెతన్యాహు కార్యాలయాన్ని ఢీకొన్న క్షిపణి
- ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సోమవారంనాడు సంచలన ప్రకటన

### బాన్సువాడ ఘటన

## దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



2లో

### దేశం కోసం రాహుల్‌గాంధీ

# ప్రధాని కావాలి



- దేశం కోసం ఈ ప్రతిపాదనకు ఓకే చెప్పండి
- రాహుల్‌గాంధీని కోరిన సీఎం రేవంత్
- సానుకూలంగా స్పందించిన రాహుల్
- మోదీపై యుద్ధానికి సిద్ధమంటూ ప్రకటన
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షులతో సమావేశంలో ఆసక్తికర పరిణామం
- చప్పట్లతో మార్మోగిన సమావేశ మందిరం
- రేవంత్ శక్తిమంతుడంటూ రాహుల్ ప్రశంస
- బీసీ రిజర్వేషన్‌పై ప్రైవేటు బిల్లుకు సుముఖం





హైదరాబాద్, మార్చి 2**నవతరం** : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థిని తానేనన్న సంకేతాన్ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇచ్చారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని, ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకునేందుకు ఆయన అంగీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో సోమవారం జరిగిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది తాను ఒక ముఖ్యమంత్రిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కోరుతున్నానని అన్నారు. రాహుల్‌గాంధీ అంగీకరిస్తే ఆయన్ను ప్రధానిని చేసేందుకు బరాబర్ నిలిచి పోరాడతామని చెప్పారు. డీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రితో శృతి కలిపారు. రేవంత్ ప్రతిపాదనను సానుకూలంగా తీసుకున్న రాహుల్‌గాంధీ.. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తానే ప్రధాని అభ్యర్థినన్న సంకేతాన్ని రాహుల్‌గాంధీ తొలిసారిగా ఇచ్చారు. రాహుల్ స్పందనతో సమావేశ మందిరం చప్పట్లతో దద్దరిల్లి పోయింది. ఏపీ, తెలంగాణ డీసీసీ

మిగతా 2లో

### పశ్చిమాసియాలో యుద్ధం

# తీవ్రమైన మలుపు

- అమెరికాకు తోడుగా రంగంలోకి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ
- ఇరాన్‌కు మద్దతుగా హెజ్బొల్లా, ఇరాకీ సాయుధ మిలీషియా
- దాడులు నాలుగైదు వారాలు కొనసాగుతాయన్న ట్రంప్
- ఇరాన్‌పై కొన్ని అరబ్ దేశాలూ దాడి చేస్తాయని ప్రకటన
- చర్చల కోసం ప్రయత్నించట్లేదని స్పష్టం చేసిన ఇరాన్

- ఇజ్రాయెల్, ఇరాక్, గల్ఫ్ దేశాల్లో ఇరాన్ క్షిపణి దాడులు
- ఆరామ్‌కో చమురు రిఫైనరీపై దాడి.. సరఫరా బంద్
- ఇరాన్‌పై మరింతగా విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపైనా భీకర దాడి
- నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి?
- హోర్ముజ్ మార్గంలో చమురు నౌకలపై డ్రోన్ దాడులు
- భారతీయుడు సహా ఇద్దరి మృతి
- కూలిపోయిన మూడు అమెరికా ఎఫ్-15ఈ ఫైటర్లు
- వాటిని కువైట్ పొరపాటున కూల్చేసిందన్న అమెరికా
- వాటిలో ఒక దాన్ని తామే కూల్చేశామన్న ఇరాన్

మిగతా 2లో



|| గల్ఫ్ యుద్ధం ప్రమాదకర మలుపు తీసుకుంటోంది! అమెరికాకు తోడుగా రంగంలోకి దిగుతామని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సంయుక్తంగా ప్రకటించాయి! మరోవైపు హెజ్బొల్లా, ఇరాకీ సాయుధ మిలీషియాలు ఇరాన్‌కు మద్దతు ప్రకటించాయి. ఇరాన్‌పై ఆగ్రహంగా ఉన్న అరబ్ దేశాలూ దాడుల్లో కలిసి వస్తాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ||

దుబాయ్/వాషింగ్టన్, మార్చి 2**నవతరం**
పశ్చిమాసియాలో యుద్ధం మరో తీవ్రమైన మలుపు తీసుకుంటోంది. ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై విరుచుకుపడితే.. ఇరాన్ బదులుగా ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. సోమవారం ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌లోని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థ, ఇరాకీ సాయుధ మిలీషియా గ్రూపులు తెరపైకి వస్తే.. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్‌కు తోడుగా ఫ్రాన్స్, యూకే, జర్మనీ రంగంలోకి వచ్చాయి. ఈ మేరకు మూడు దేశాలు సోమవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశాయి. హెజ్బొల్లా ఆదివారం రాత్రి ఉన్నట్టుండి

# దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి





అధ్యక్షులతో రాహుల్‌గాంధీ మాటామంతీ కార్యక్రమానికి ముగింపుగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిందేనన్నారు. ఆయన కుటుంబంలో ముత్తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీలు ప్రధానులుగా చేశారని గుర్తు చేసుకున్నారు. కుటుంబంలో ముగ్గురు ప్రధాను లుగా చేయడంతో రాహుల్‌గాంధీకి ప్రధాని పదవిపై వ్యామోహం లేదని చెప్పారు. అత్యంత సాధారణ జీవితం గడుపుతూ, అందరితో కలిసి పోతూ రాజకీయాలు నిర్వహిస్తున్నారని అన్నారు.దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. "రాహుల్‌గాంధీ కూడా తాను ప్రధాని అయ్యేందుకు కృషి చేయాలి. దేశం కోసం ఆయన ఈ బాధ్యత తీసుకోవాలి. రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేయాలన్నది దేశ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల కోరిక" అంటూ రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. బాధ్యత తీసుకోవడానికి తాను సిద్ధమే అన్నట్లుగా రాహుల్ నవ్వుతూ తల ఊపారు. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తన ప్రసంగం కొనసాగిస్తూ, గడిచిన 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం స్థాయికి వచ్చిన తాను ప్రజాజీవితంలో ఏనాడూ పైరవీలు చేయలేదని చెప్పారు. ప్రజా సమస్యలపై గళం విప్పుతూ, పోరాటాలు చేస్తూ ఈ స్థాయికి వచ్చానని వివరించారు. పోరాటాల సందర్భంగా తనపై కేసులు పెట్టారని, పరువు నష్టం దావాలు కూడా వేశారని చెప్పుకొచ్చారు.

రేవంత్ శక్తివంతమైన నాయకుడు: రాహుల్

సీఎం రేవంత్‌రెడ్డి శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారంటూ రాహుల్‌గాంధీ ప్రశంసించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని సూచించారు. పార్టీలో పాత, కొత్తనేతలు అంటూ లేదని, అందరూ కలిసి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కాగా, ప్రధాని అభ్యర్థిత్వ బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగానూ ఆయన పేరును ప్రతిపాదించింది కూడా రేవంత్‌రెడ్డేనంటూ పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎంపికకు సంబంధించి సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చ వచ్చినప్పుడు ఆ బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్.. రాహుల్‌ను కోరారని చెబుతున్నారు. మళ్లీ ఇప్పుడు ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్ రాహుల్‌ను కోరడం, ఆయన సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది.

# సూర్యాపేట జిల్లా మైనింగ్‌లో అక్రమాలు

హైదరాబాద్,మార్చి2 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సూర్యాపేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించారని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాల్లో లోపం, లాటిట్యూడ్, లాంగిట్యూడ్, డీజీపీఎస్ సర్వే వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. జియోలాజికల్ నివేదికలు సైతం లేవని ఆరోపించారు. మినరల్ ఆక్షన్ రూల్స్-2015 ఉల్లంఘన జరిగిందని హైకోర్టు సూచనలు పట్టించుకోలేదన్నారు. పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్ల ప్రకటన,కంపెనీల ఎంపికపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు. మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కేసులు ఎదుర్కొంటున్న డెక్కన్ సిమెంట్స్, ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు బ్లాక్‌ల కేటాయింపుపై సందేహాలున్నాయని తెలిపారు.టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అన్ని అనుమతుల తర్వాతే పారదర్శకంగా కొత్త వేలం నిర్వహించాలని సూచించారు. గనుల శాఖ చేపట్టిన ఈ వేలం ప్రక్రియ పారదర్శకతకు విరుద్ధంగా సాగిందని ఆయన విమర్శించారు. టెండర్ నోటీసు జారీకి ముందే మినరల్ బ్లాక్‌లను ఖచ్చితంగా గుర్తించి పూర్తి వివరాలు వెల్లడించడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఈ అక్రమ టెండర్లపై మరింత ఆందోళన కలిగించే అంశాలను కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. న్యాయపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వేలాన్ని ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సూచనలను పట్టించుకోకపోవడం, చట్టపరమైన , పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం వంటి



అంశాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. మైన్స్ అండ్ జియోలజీ శాఖ లీగల్ ఆఫీసర్ ఈ బ్లాక్‌ల సమాచారాన్ని గోప్యంగా పేర్కొంటూ ఫిర్యాదుదారునికి ఇవ్వడానికి నిరాకరించడం పారదర్శకతపై అనుమానాలు పెంచుతోందని అన్నారు.ప్రస్తుత వేలం ప్రక్రియకు సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే నిలిపివేయాలని, టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర , పారదర్శక విచారణను నిర్ణీత కాలపరిమితి లో పూర్తి చేయాలని, అవసరమైన శాస్త్రీయ సర్వేలు, జియోలాజికల్ డేటా వెల్లడి, అటవీ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా కొత్త టెండర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ లేఖ ప్రతులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపారు

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

కామారెడ్డి,మార్చి2 హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు.

## ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి




టెహ్రాన్,మార్చి2మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని తమ క్షిపణి విజయవంతగా ఢీకొట్టిందని ప్రకటించింది. దాడి జరిగినట్టు చెబుతున్న సమయంలో నెతన్యాహు తమ కార్యాలయంలో ఉన్నారా లేదా అనేది ఇంకా తెలియలేదు. 'క్రిమినల్ ఇజ్రాయెల్ ప్రధానవ ంత్రి నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాన్ని ఖైబర్ షెకాన్ బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టింది' అని ఆర్ఆర్‌జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఇరాన్ ప్రకటనను ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని మరణించడంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరిగాయి.

ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. ఇరాన్ ఆదివారం జరిపిన క్షిపణి దాడుల్లో జెరూసలేం సమీపంలోని బీట్ షెమేష్‌లో 10 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగుతాయని ఇరాన్ ప్రకటించింది. దీనిపై ఇజ్రాయెల్ అంతే వేగంగా స్పందించింది. ఇరాన్ ప్రతిదాడులకు దిగితే మునుపెన్నడూ ఎరుగని రీతిలో భయంకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది.

## సమర్థ పాలనకు అన్ని

# శాఖల్లోనూ ఏఐ వినియోగం



రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

# పశ్చిమాసియాలో యుద్ధం మరో తీవ్రమైన మలుపు

(మొదటి పేజి (తరువాయి)

ఇజ్రాయెల్‌పైకి దాడికి దిగడంతో.. ప్రతిగా ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు మద్దతుగా యూకే తెరపైకి రావడంతో సైప్రస్‌లోని యూకే సైనిక స్థావరంపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. అంతేకాదు భారీ స్థాయిలో క్షిపణి దాడులు కూడా చేస్తామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. మరోవైపు తమ ప్రాంతాలపై దాడులు ఆపకుంటే.. తాము ఇరాన్‌పై దాడికి దిగుతామని సౌదీ, కువైట్, ఖతార్, బహ్రెయిన్ హెచ్చరించాయి.

ఇరాన్‌పై దూకుడుగా దాడులు

ఇజ్రాయెల్, అమెరికా ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇరాన్ రాజధాని టెహ్రాన్, ఇస్ఫహాన్ నగరాల్లో భీకర దాడులకు దిగాయి. ఫైటర్లు, క్షిపణులతో విరుచుకుపడ్డాయి. మొత్తంగా ఇరాన్‌లో 130 పట్టణాలపై దాడులు చేశాయి. నౌకాదళ స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ క్షిపణి ప్రయోగ వ్యవస్థలు, డ్రోన్ స్థావరాలపై ప్రత్యేక దృష్టిపెట్టి విధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) సోమవారం ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన రెండు సుఖోయ్-24 ఫైటర్లను కూల్చేశామని ఖతార్ రక్షణ శాఖ ప్రకటించింది. ఇక అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో మృతుల సంఖ్య 555కు చేరిందని రెడ్ క్రిసెంట్ సంస్థ వెల్లడించింది. టెహ్రాన్‌లోని గాంధీ ఆస్పత్రి సహా ఇరాన్‌వ్యాప్తంగా 9 ఆస్పత్రులపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఇరాన్ పార్లమెంట్ హెల్త్ కమిటీ సభ్యురాలు ఫాతిమా బేగీ తెలిపారు.

అరాఫీ చనిపోయారంటూ ప్రచారం..

కాగా ఖమేనీ మరణంతో ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అయతుల్లా అలీరెజా అరాఫీ సోమవారం ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో మరణించారనే ప్రచారం జరిగింది. కొన్ని ఇజ్రాయెల్ వార్తా సంస్థలు, సోషల్ మీడియాలో దీనిపై కథనాలు వచ్చాయి. కానీ అంతర్జాతీయ వార్తా సంస్థలుగానీ, ఇరాన్ అధికారిక మీడియాగానీ దీనిని ధ్రువీకరించలేదు. ఇక ఇరాన్ కొత్త నేతలు తనతో చర్చలు జరిపేందుకు ముందుకు వచ్చారన్న ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ భద్రతా మండలి చీఫ్ అలీ లరిజని ఖండించారు. తాము అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

## భారత్‌కు యురేనియం సహా ఇతర కీలక ఖనిజాలను సరఫరా

భారత ప్రధాని నరేంద్ర మోదీల మధ్య సోమవారం ఇక్కడి హైదరాబాద్ హౌస్‌లో జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. రక్షణ రంగం, కీలక సాంకేతిక పరిజ్ఞానం, చిన్న, మాడ్యులర్ తరహా అణు రియాక్టర్ల సరఫరా, విద్య, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు ప్రధానులు అంగీకరించారు. పౌర అణు విద్యుత్తు కోసం కెనడా 2.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.24వేల కోట్లు) యురేనియాన్ని సరఫరా చేయనుంది. అమెరికాతో ఆర్థిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత్‌తో వాణిజ్యాన్ని పెంచుకోవాలని భావిస్తున్న కెనడా అందుకు అనుగుణంగా చర్చలు జరిపింది. తొలుత ముంబైలో దిగి అక్కడ రెండు రోజులు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపిన ప్రధాని కార్నే ఆదివారం ఢిల్లీ రావడం గమనార్హం. ప్రస్తుతం ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 13 బిలియన్ డాలర్లు (రూ.1.20వేల కోట్లు) వరకు ఉండగా, దాన్ని గణనీయంగా పెంచాలని నిర్ణయించారు. అందుకే రెండు దేశాల్లో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు పెరిగేలా సమగ్ర ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నట్టు ఈ సందర్భంగా మోదీ ఓ ప్రకటనలో తెలిపారు. భారత్‌లో కెనడా పెట్టుబడిదార్లు 100 బిలియన్ డాలర్లు (సుమారు రూ.9లక్షల కోట్లు)వరకు పెన్షన్ ఫండ్‌ల్లో పెట్టారని, దేశం వృద్ధిపై వారికున్న విశ్వాసానికి ఇదే నిదర్శనమని చెప్పారు.

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు.

దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

### బాణాసంచా ప్రమాద ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

అమరావతి,ఫిబ్రవరి28 కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్.జగన్ ఆవేదన వ్య క్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది.


నవతరం
నేటితరం కోసం...
మంగళవారం 03 మార్చి 2026

# ఇరాన్ దాడులతో బిక్కుబిక్కుమంటున్న దుబాయ్

## వరుస డ్రోన్ దాడులతో ప్రజల్లో భయాందోళనలు

అబుదాబి,మార్చి2  పర్యాటకులు, ధనవంతులు, వ్యాపారాలకు స్వర్గధామంగా గుర్తింపు పొందిన దుబాయి నగరం ఇరాన్ ప్రతీకార దాడులతో వణికిపోయింది. శనివారం నుంచి క్షిపణులు, డ్రోన్లతో వరుస దాడులు చేస్తున్న ఇరాన్.. ఆదివారం కూడా దాడి చేసింది. ఈ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని దుబాయి ప్రభుత్వం ప్రకటించినప్ప టికీ.. నిత్యం ప్రశాంతంగా ఉండే నగరంలో భారీ పేలుళ్ల శబ్దాలు, మంటలు, ఆకాశంలోకి లేస్తున్న దట్టమైన పొగ.. స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. చాలామంది స్థానికులు, పర్యాటకులు దాడులకు సంబంధించిన వీడియోలను సోషల్‌మీ ి యాలో పోస్ట్ చేశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంగా ఉందని చెప్పారు. ముందుజాగ్రత్తగా ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్లన్నింటినీ కూల్చివేశామని ప్రకటించింది.

అయితే, జెబెల్ అలీ పోర్టు సమీపంలో ఇరాన్ ప్రయోగించిన ఓ డ్రోన్ పడి భారీగా మంటలు చెలరేగాయి. దుబాయి గగన రక్షణ వ్యవస్థ కూల్చివేసిన ఇరాన్ డ్రోన్ శకలాలు పడటంతో పామ్ హోటల్‌లో స్వల్పంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయని, వారు ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇరాన్ దాడితో దుబాయిలోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనాలుగా గుర్తింపు పొందిన బుర్జ్ ఖలీఫా, బుర్జ్ అల్ అరబ్‌లకు ముప్పు ఏర్పడింది. శనివారం రాత్రి ఇరాన్ డ్రోన్ శకలాలు బుర్జ్ అల్ అరబ్ భవనాన్ని తాకటంతో అది స్వల్పంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఈ రెండు భవనాలను అధికారులు ఖాళీ చేయించారు. ఆదివారం తెల్లవారుజామున మూడు భారీ పేలుళ్లు వినిపించాయని స్థానికులు చెప్పారు. కృత్రిమంగా సృష్టించిన విలాసవంతమైన పామ్ జుమైరా దీవిలో కూడా డ్రోన్ పడటంతో మంటలు చెలరేగాయి. కాగా, నగరంలో పరిస్థితి అంతా మామూలుగానే ఉందని దుబాయి మీడియా కార్యాలయం ప్రకటించింది. అత్యవసర వైద్యసేవల కోసం దుబాయిలో 1,200 పడకల రషీద్ ప్రభుత్వాసుపత్రిని సిద్ధం చేసినట్లు అక్కడ సేవలందిస్తున్న ఓ భారతీయ వైద్యుడు చెప్పారు.




400మంది నర్సింగ్ సిబ్బంది, 200మందికిపైగా వైద్యులను ఉంచినట్లు తెలిపారు. నగరంలో వందలకొద్ది అంబులెన్సులను సిద్ధంగా ఉంచారని అన్నారు. దుబాయిలో పరిస్థితి కాస్త ఆందోళనక రంగానే ఉంది. ఆదివారం మధ్యాహ్నానికి పేలుళ్లు పెరిగాయి. అయినా పరిస్థితి అదుపులోనే ఉంది. సామాన్య జనజీవనానికి పెద్దగా అంతరాయాలు ఏమీ లేవు. ఇళ్లకే పరిమితమయ్యాం.

ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయం వెంటాడుతున్నా, ఇక్కడి ప్రభుత్వంపై మాకు నమ్మకం ఉంది. యూఏఈ ఇప్పటికే ఎన్నో జాగ్రత్త చర్యలు చేపట్టింది.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

### ఆకాశంలో కనిపించనున్న బ్లడ్‌మూన్






హైదరాబాద్,మార్చి2 మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్రగ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్‌మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది. దేశంలోని చాలా నగరాల్లో 7 నుంచి 25 నిమిషాల పాటు బ్లడ్‌మూన్‌ను వీక్షించే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు దాదాపు 20 నిమిషాలకుపైగా సమయం వరకు గ్రహణాన్ని వీక్షించనున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి భారతదేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాలు అత్యంత అనుకూలమైనవి. ఈ ప్రాంతాల్లో త్వరగా చంద్రోదయం అవుతుంది కాబట్టి గ్రహణం ఎక్కువ సేపు ఉంటుంది. ఇటానగర్,గువహటి, సిలిగురి, కోల్‌కతా వంటి నగరాల్లో గ్రహణం అత్యంత స్పష్టంగా, ఎక్కువ సమయం పాటు కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు





Press Note No. 26 Dated: 02.03.2026

JUNIOR ASSISTANT, I/c GRAMA PAALANA OFFICER OF QUTHBULLAPUR TAHSIL OFFICE, MEDCHAL-MALKAJGIRI DISTRICT IS IN ACB NET

On 02.03.2026, the (AO) Sri. G. Ganesh, Village Revenue Officer (VRO), Quthbullapur Tahsil office, Medhcal-Malkajgiri District was caught red handed by the ACB, City Range-I unit, when he demanded an amount of Rs. 20,000/- and accepted the part payment of bribe amount of Rs. 15,000/- from the complainant for doing an official favour i.e. "for processing and issuing family member certificate to the complainant. Earlier, the AO had accepted the bribe amount of Rs. 5,000/- in cash as initial payment.

The tainted bribe amount of Rs. 15,000/- was recovered from the possession of the AO at his instance. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):
In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

02/03/2026
P.R.O.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.

కుత్బుల్లాపూర్, నవతరం: 15000 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు జూనియర్ అసిస్టెంట్ గణేష్. ఫ్యామిలీ సర్టిఫికెట్ విషయంలో 30 వేలు డిమాండ్ చేసి,15000 తీసుకుంటు ఉండగా రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్.

## లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి



బీరూట్,మార్చి2: లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి చేసింది. లెబనాన్‌లోని దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఆ తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతీకారం తీర్చుకుంది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్ క్షిపణి మరియు డ్రోన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ హత్య, పునరావృత ఇజ్రాయిల్ దురాక్రమణలకు ప్రతీకారంగా లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సరిహద్దు దాటి క్షిపణులు ప్రయోగించింది. ఈ మేరకు హెజ్బుల్లా ఒక ప్రకటనను విడుదల చేసింది. ఒక సంవత్సరానికి పైగా కాలం తర్వాత హెజ్బుల్లా ఇజ్రాయిల్‌పై దాడి చేసినట్లు ప్రకటించుకోవడం ఇదే తొలిసారి.

ఈ దాడిలో ఒక ప్రక్షేపకాన్ని అడ్డుకున్నామని, మరికొన్ని బహిరంగ ప్రదేశాల్లో పడ్డాయని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలిపాయి. ఈ ఘటనల్లో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. 2024లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఇజ్రాయిల్ మరియు హెజ్బుల్లా మధ్య ఏడాదికిపైగా కొనసాగిన ఘర్షణలకు ముగింపు పలికింది. ఆ సమయంలో ఇజ్రాయిల్ దాడులు హెజ్బుల్లాను గణనీయంగా బలహీనపరిచినట్లు విశ్లేషకులు భావించారు. అయితే, అప్పటి నుంచి ఒప్పంద ఉల్లంఘనలపై ఇరుపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, బీరూట్ దక్షిణ శివార్లలో వేలాది హెజ్బుల్లా మద్దతుదారులు ఇరాన్ సుప్రీం నాయకుడికి నివాళులర్పించారు.

### నేడు చంద్రగ్రహణంతో యాదాద్రి ఆలయం మూసివేత



యాదగిరిగుట్ట,మార్చి2 ఈ నెల 3న సంపూర్ణ చందగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో భవానీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. చందగ్రహ ణం కారణంగా ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు, అనుబంధ దేవాలయాలలో ఉదయం 7 గంటలలోపు సుప్రభాత, నిజాభిషేకం, అర్చనలు ముగించి మూసివేస్తామని వెల్లడించారు.

4వ తేదీన ఉదయం 3 నుంచి 5.30 గంటల వరకు ప్రధానాలయంతో పాటు ఉపాలయాలను తెరిచి గ్రహణ దోష పరిహారార్థం సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సుప్రభాతం, తిరువారాధన, బాలబోగం, ఆరగింపు, నిజాభిషేకం నిర్వహించి, ఉదయం 8.45 గంటలకు ఉభయ దర్శనాలను ప్రారంభిస్తామని చెప్పారు. చందగ్రహణం సందర్భంగా స్వామివారి సన్నిధిలో రేపు జరిగే హోలికోత్సవాన్ని సోమవారం సాయంత్రం నిర్వహిస్తామని ప్రకటించారు.

## స్టాక్ మార్కెట్లపై యుద్ధం ప్రభావం

### తీవ్రంగా నష్టపోయిన సూచీలు



ముంబయి,మార్చి1 ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, చమురు రేట్ల పెరుగుదలతో సూచీలు దారుణంగా పడిపోయాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 300 పాయింట్ల మేర పడిపోయింది. సోమవారం ఉదయం 9.25 గంటల సమయంలో సెన్సెక్స్ 1,048.48 పాయింట్లు దిగజారింది. దీంతో 80,238.71 వద్ద, నిఫ్టీ 307.35 పాయింట్లు పతనమై 24,871.30 వద్ద కొనసాగుతున్నాయి. రూపాయి విలువ క్షీణించింది. నేటి సెషన్‌లో 24 పైసలు తగ్గింది. దీంతో 91.32గా ట్రేడ్ అవుతోంది. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 2,700 పాయింట్లు, నిఫ్టీ 530 పాయింట్లు కుంగడంతో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళన చెందారు. ప్రస్తుతం మార్కెట్లు కొద్దిగా కోలుకున్నప్పటికీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇరాన్-అమెరికా యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు రేట్లు భగ్గుమన్నాయి. ముడి చమురు ధర 80 డాలర్లపైగా ట్రేడ్ అవుతోంది. దీని ప్రభావంతో దేశీయంగా చమురు రంగ షేర్లు బాగా పడిపోయాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 5 శాతం మేర కుంగింది. మారుతి సుజుకీ, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. క్రితం సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.7536 కోట్ల విలువైన ఈక్విటీలను అమ్మారు. ఇది కూడా మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది.

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

### శంషాబాద్ నుంచి పలు విమానాల రద్దు

హైదరాబాద్,మార్చి2 రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ నుంచి విదేశాలకు వెళ్లాల్సిన అనేక విమానాలు రద్దయ్యాయి. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా విమానాయన సంస్థలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. శంషాబాద్ విమానాశ్రయం నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియా వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. అలాగే కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే సర్వీసులు కూడా తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన సుమారు 22 విమానాలు రద్దు కాగా, వివిధ దేశాల నుంచి రావాల్సిన మరో 22 విమానాలు కూడా రద్దయ్యాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎమిరేట్స్, కతార్ ఎయిర్‌వేస్ వంటి విమానయాన సంస్థలు విమానాలను రద్దు చేశాయి.

విమానాల రద్దుతో శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు ప్రయాణికుల లేక వెలవెలబోతున్నాయి. ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక సూచన జారీ చేసింది. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని..ౖలట్ స్టేటస్‌ను ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లు, ఎయిర్‌పోర్ట్ అధికారుల ద్వారా తెలుసుకోవాలని డీజీసీఏ సూచించింది.

## మార్చి 3న చంద్రగ్రహణం


తిరుపతి,మార్చి2 చందగ్రహణం కారణంగా మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తారు. తిరిగి బుధవారం వేకువ జామున సంప్రోఓణ అనంతరం తెరుస్తారు. అలాగేఉదయం తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని టిటిడి స్థానికాలయాలను మార్చి 3వ తేది మూసివేస్తారు. తిరిగి మార్చి 3వ తేది రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. మార్చి 3వ తేది మంగళవారం మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 గంటల వరకు చందగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం, శ్రీ శ్రీనివాస ఆలయాలను మంగళవారం ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 తెరిచి, శుద్ధి, పుణ్యహవచనం ఇతర కైంకర్యాల అనంతరం రాత్రి 9 గంటలకు సర్వదర్శనానికి అనుమతిస్తారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, తిరుపతిలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామివారి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. నారాయణవనంలోని శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి, రాత్రి 7:30 గంటలకు తెరుస్తారు. ఆలయ శుద్ధి, పుణ్యహవచనం తదితర సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

## ఉగాదికి విశ్వంభర
# స్పెషల్ గ్లింప్స్




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు వశిష్ఠ ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా,యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలు చోటా కే నాయుడు నిర్వహిస్తున్నారు. విజువల్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతోంది. షూటింగ్ పూర్తయినప్పటికీ 'విశ్వంభర' విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలుస్తోంది. అత్యున్నత స్థాయి సీజీ వర్క్ అవసరం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ సమయం తీసుకుంటున్నారు. టీజర్‌లోని కొన్ని గ్రాఫిక్స్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలను సీరియస్‌గా తీసుకుని రీ-వర్క్ కూడా చేపట్టినట్లు సమాచారం. ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కే దాదాపు రూ.75 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా 'విశ్వంభర' స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీజర్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, కొత్త గ్లింప్స్‌తో అంచనాలను మరింత పెంచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# పెద్ది రెండో సింగిల్ విడుదలకు సిద్ధం





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. తొలి పాట 'చికిరి చికిరి'కి మంచి స్పందన లభించిన నేపథ్యంలో రెండో సాంగ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి ఎలాంటి ప్రోమో విడుదల చేయకపోవడంతో పాట రిలీజ్ టైమ్‌పై కొంత గందరగోళం నెలకొంది. తాజా అప్‌డేట్ ప్రకారం 'రాయ్ రాయ్ రా రా' పాటను మంగళవారం సాయంత్రం 7:02 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రిలీజ్ టైమ్‌ను కన్ఫర్మ్ చేస్తూ చరణ్‌కి సంబంధించిన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో చరణ్ మాస్ అవతా-ర్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఉత్సాహ పరుస్తున్నారు.

ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ పాట మోటివేషనల్ టచ్‌తో కూడిన మాస్ నంబర్‌గా ఉండనుంది. ముఖ్యంగా చరణ్ డాన్స్ మూవ్స్ ఈ సాంగ్‌కు హైలైట్ అవుతాయని టాక్. తన ఎనర్జీ, గ్రేస్‌తో చరణ్ మరోసారి అభిమానులను అలరించనున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ సాంగ్‌పై భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# టాక్సిక్‌లో తబాహి సాంగ్ విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యష్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందనే విశ్వాసం అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'తబాహి'ను మేకర్స్ విడుదల చేశారు. అయితే కేవలం ఆడియో రూపంలో మాత్రమే సాంగ్ విడుదల కావడంతో ఫ్యాన్స్ కొంత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విజువల్ ప్రెజెంటేషన్ కోసం ఎదురు చూసిన అభిమానులకు లిరికల్ లేదా వీడియో సాంగ్ రాకపోవడం చిన్న నిరుత్సాహమే అయినప్పటికీ, పాట మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఈ సాంగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో అన్ని ప్రధాన భాషల్లో విడుదల చేశారు. తెలుగులో ఈ పాటకు ప్రముఖ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు విశాల్ మిశ్రా స్వరపరచి స్వయంగా ఆలపించారు. మ్యూజిక్‌లో యాక్షన్ మూడ్, ఎమోషనల్ అండర్‌టోన్ కలగలిపిన శైలి కనిపిస్తోందని సంగీత ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. 'టాక్సిక్'లో యష్‌కు జోడీగా కియారా అద్వాని నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ తారాగణం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి 'తబాహి' సాంగ్‌తో 'టాక్సిక్' మ్యూజికల్ జర్నీ ప్రారంభమైంది. త్వరలో విజువల్ సాంగ్ విడుదలైతే అంచనాలు మరింత పెరగడం ఖాయం.




## స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ ఔట్




గ్లోబల్ స్టార్

యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా ఈ చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలుపెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్ రాజ్. ఇదిలా ఉంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ప్రకాశ్ రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్ నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకి వచ్చింది. రాజకీయాలకు సంబంధించిన కామెంట్స్ చేయడం సినిమాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని సందీప్ రెడ్డి వంగా ప్రకాశ్ రాజ్‌కు చెప్పాడట. అయితే కామెంట్స్ చేయడం గురించి ప్రకాశ్ రాజ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి ఎలాంటి హామీనివ్వకపోవడంతో ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది.



# సొంతూరు తుమ్మెన్‌పేట్‌లో విరోష్ దంపతులు

### తులసిపూజ..సత్యనారాయణస్వామి వ్రతం

వివాహానంతరం టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక స్వగ్రామానికి రావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం తుమ్మెన్‌పేట గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. నూతన దంపతుల రాకతో గ్రామంలో ఉత్సాహం వెల్లివిరిసింది. పెళ్లి తర్వాతి సంప్రదాయ ఆచారాల్లో భాగంగా ఈ జంట డప్పు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా గ్రామంలోకి ప్రవేశించారు. అనంతరం తులసిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సత్యనారాయణ స్వామి వ్రతంలో ఆసీనులై, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 400 మందికి పైగా ఆహ్వానితులు హాజరైనట్లు సమాచారం. విజయ్-రష్మికలను ఒక్కసారి చూడాలనే ఆశతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా చేరుకున్నారు. తమ అభిమాన నటులు సొంత ఊరిలో ఇంత సాదాసీదాగా, సంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకోవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులన్నీ జనంతో కళకళలాడాయి.

## ఉస్తాద్ నుంచి పవన్ మరో లుక్




పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్నది. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా, సాంగ్స్ నెట్టింట వైరల్ అవుతున్నారు. మేకర్స్ ఏదో ఒక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టైల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు.

తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది..

అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com